నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 27, జూన్ 2024 పేజీలు: 04




## మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

- మూడు నెలల పాటు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ
- 70 మందికి కుట్టు మిషన్లు పంపిణీ
- బిఆర్ఎస్ నాయకుడు ఎల్లం కుటుంబ సభ్యులకు అండగా ఉంటా..: ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

ఫోకస్ న్యూస్, షామీర్ పేట్ కంటోన్మెంట్ జూన్ 26:

మహిళాలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని, మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి తెలిపారు. బుధవారం శామీర్ పెట్ మండలం మలక్ పేట్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎస్సీ కార్పొరేషన్ మరియు ప్రో ఫ్యాషన్, మిగతా 2లో..



## డ్రగ్స్, గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..

- డ్రగ్స్ నిర్మూలన ర్యాలిని జెండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి..

మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 26:

మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలిని జెండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, పట్టణంలోని పట్టణ రెండవ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక, తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత మిగతా 2లో..






## అర్హులందరికీ డబుల్ ఇండ్లు కేటాయించాలి

- నియోజకవర్గానికి అధిక బడ్జెట్ కేటాయించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలి..
- బస్తీ దావఖానా అంగన్వాడి కేంద్రాలను పెంచాలి
- వివిధ అంశాలపై హైదరాబాద్ కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

వివరాలు 02లో..

## మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు..

వివరాలు 02లో..



# మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

(మొదటిపేజీ తరువాయి..)

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శామీర్ పెట్ మండలం మలక్ పేట్ గ్రామానికి చెందిన 70మంది మహిళాలకు దాదాపు 3నెలలు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి, ఉచితంగా కుట్టుమిషన్ లను మల్లారెడ్డి హాజరై మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. బిఆర్ ఎస్ నాయకుడు ఎల్లం కుటుంబ సభ్యులు పరామర్శించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి ఇటీవల కారు ప్రమాదంలో మరణించిన షామీర్పేట మండలం లాల్ గండి మలక్ పెట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఎల్లం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించి, వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన వారికి డబల్ ఇండ్లు కేటాయించాలి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 26:

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ కోరారు. బుధవారం నాడు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని లక్డీకపూల్‌లోని ఆయన ఛాంబర్‌లో కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలో మారేడుపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బడ్జెట్ గురించి చర్చించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆసుపత్రిలో, అంగన్వాడి కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో మరికొన్ని బస్తీ దావఖానాలు, అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలని నివేదిక అందించారు.

# బోనకల్‌లో విద్యా సంస్థలకు పిలుపునిచ్చిన ఏబీవీపీ

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి
మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 26:

ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్న విద్యార్థులకు ఎప్పటి వరకు పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ పంపిణీ చేయలేదు అలాగే ప్రైవేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్నటువంటి అడ్డగోలు ఫీజులు అరికట్టడంలో విఫలమైంది అధిక ఫీజులు నియం త్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించాలని విద్యాసంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఈ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బందు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్ మండల నాయకులు బంధం నాగేశ్వరరావు దొంతు రాధాకృష్ణ దొంతబోయిన సురేష్ సుధాకర్ మరియు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# డ్రగ్స్ గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం







(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే మన మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొద్ది సంవత్సరాలుగా గంజాయి, డ్రగ్స్ లాంటి మారక ద్రవ్యల వ్యసనాలకు ఎంతో మంది యువత బానిసలుగా మారి వారి జీతంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు. కానీ ఇకపై అలాంటి పరిస్థితి మును ముందు ఉండకుండా మిర్యాలగూడ నియోజకవర్గం గంజాయి, డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని మేము బలంగా నిర్ణయించుకున్నాం.

గంజాయి, డ్రగ్స్ నీ పూర్తిగా నిర్మూలన చేసేందుకు పోలీస్ సిబ్బంది కూడా సీక్రెట్ సెర్చింగ్ చేస్తూ దాదాపు ఈ రెండు నెలల లోనే ఎంతో మంది డ్రగ్స్, గంజాయి వ్యాపారం చేసే వారిని మరియు సేవించే వారిని పట్టుకోవడం జరిగింది. పోలీస్ అధికారుల కృషికి వారిని అభినందిస్తున్నాము. ఇదేవిధంగా పనిచేస్తూ డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలన చేయాలని పోలీస్ అధికారులను కోరారు. అలాగే ముఖ్యంగా ఈ మాదక ద్రవ్యాల వ్యసనాలకు బానిసలు అవుతున్న యువకుల తల్లి తండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ వహిస్తూ వారిని ఒక దారిలో పెట్టాల్సిన అవసరం చాలా ఉంది. అలాగే ఈ గంజాయి, డ్రగ్స్ సేవించు, వ్యాపారం చేయు వారి వివరాలు ఎవరికి తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు. అదేవిధంగా ప్రతీ పాఠశాలలో మరియు కళాశాలలో ఉదయం ప్రార్థన సమయంలో ఈ మారక ద్రవ్యాల నిర్మూలనపై కొద్దిసేపు పిల్లలకు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మాదకద్రవ్యాల బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాన్ని వనపర్తిలో పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన భారీ ర్యాలీలో కలెక్టర్ తో పాటు రక్షిత కృష్ణ మూర్తి, జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు ఎస్పి తేజావత్ రాందాస్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి ప్రభుత్వ బాలుర కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు సాగిన ర్యాలీకి వారు జండా ఊపి ప్రారంభించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై జిల్లా సాంస్కృతిక శాఖ చేపట్టిన ఆట పాటలతో కళాకారులు పాడిన పాటలతో పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామని ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడినట్లు తెలిస్తే వెంటనే పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం నుండి యువత దూరంగా ఉండాలని విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకు న్న ఆశలను వమ్ము చేయకుండా చెడు అలవాట్లకు గురి కావద్దని సూచించారు. ఎవరైనా తమ ఇంట్లో కానీ స్నేహితులు కానీ చెడు అలవాట్లకు గురి అవుతుంటే వెంటనే పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల ఫ్రీ జిల్లాగా మార్చాలని తద్వారా రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం లోనే అత్యధిక యువత కలిగిన భారత దేశంలో యువత మాలగద్రవ్యాల బారిన పడకుండా తాగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు యువత చేతుల్లో ఉందని అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.









## బోయిన్ చెరువు సుందరీకరణ కోసం రూ.20కోట్లతో ఏం అభివృద్ధి చేశారు?

- గుర్రపు డెక్కను తొలగించుటకు కోట్ల రూపాయలు స్వాహా చేస్తున్న రాజకీయ నేతలు
- చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, బతుకమ్మ ఘాటును స్విమ్మింగ్ పూల్ గా ఏర్పాటు చేయాలి
- చెరువు చుట్టూ ప్రభుత్వ భూమిని కబ్జా నుండి అధికారులు కాపాడాలి
- బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్న ప్రకాష్

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్ జూన్ 26:

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్‌లో బోయిన్ చెరువు సుందరీకరణ కోసం, గతంలో రూ.20కోట్ల నిధులు మంజూరు చేసి, అభివృద్ధి చేయకుండా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వాహా చేశారని, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్న ప్రకాష్ ఆరోపించారు. గత రెండు రోజుల క్రితం అధికారులతో కలిసి ఎమ్మెల్యే బోయిన్ చెరువును పరిశీలించి, గుర్రపు డెక్క ను తొలగించేందుకు జిహెచ్ఎంసి కమిషనర్‌కు లేఖ రాస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించి, బతుకమ్మ ఘాట్‌ను స్విమ్మింగ్ పూల్‌గా ఏర్పాటు చేసి, చెరువు చుట్టూ ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైన స్థలాలు కాపాడాలని డిమాండ్ చేశారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

- కృష్ణ సాగర్ పాదయాత్రకు బిజెపి సంఘీభావం

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు వనపర్తికి చెందిన సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్ (హోంగార్డు) అలంపూర్ నుంచి హైదరాబాద్ కు చేపట్టిన పాదయాత్రకు వారు సంఘీభావం తెలిపారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఎకో పార్కు దగ్గర కృష్ణ సాగర్ బృందానికి స్వాగతం పలికిన తర్వాత మర్రికుంట ఆంజనేయ స్వామి దేవాలయం, రూరల్ పోలీసు స్టేషన్లో మొక్కలు నాటిన అనంతరం బిజెపి జిల్లా కార్యాలయంలో మొక్కలు నాటి కృష్ణ సాగర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ కృష్ణ సాగర్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని హైదరాబాద్ చేరుకునే వరకు దారి పొడవునా పర్యావరణ ప్రేమికులు ఆయనకు సహాయ సహకారాలు అందించి రోడ్ల వెంట మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, గోనూరు యాదగిరి, నాయకులు చిలుక సత్యం సాగర్, కౌన్సిలర్ పెంద్యం నాగన్న యాదవ్, ప్రముఖ వాకర్ రఘునాథ్ రెడ్డి, ప్రవీణ్, విజయ్ సాగర్ పాల్గొన్నారు.







# మున్సిపాలిటీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లాలోని మున్సిపాలిటీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్‌తో కలిసి వనపర్తి, కొత్తకోట మున్సిపాలిటీలలో పర్యటించి పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురపాలికల పరిధిలో ప్రధాన మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని మునిసిపల్ కమీషనర్లను ఆదేశించారు. కాలువల్లో మురుగు నీరు ఎక్కడా నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. వనపర్తి పురపాలిక పరిధిలో గాంధీచౌక్ ప్రాంతంలో ఉన్న ప్రధాన మురుగు కాలువ, కొత్తకోట పురపాలిక పరిధిలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ప్రధాన కాలువల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. శానిటేషన్ సిబ్బంది మురుగు కాలువలను శుభ్రపరిచే సమయంలో గ్లౌస్, బూట్లు ధరించాలని చెప్పారు. అలాగే మునిసిపాలిటీల్లో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వనపర్తిలోని పాత యూకో బ్యాంకు దగ్గర కొనసాగుతున్న బీటీ రోడ్డు విస్తరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. రహదారుల పై మలుపుల దగ్గర సేఫ్టీ లైన్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

**నర్సరీల పరిశీలన..**

వనపర్తిలోని శ్రీనివాసపురంలో ఉన్న నర్సరీని, కొత్తకోట పట్టణంలో ఉన్న నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. నర్సరీలలో స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. నర్సరీలలో ఉన్న పెద్ద మొక్కలను అవసరమైన చోట నాటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మునిసిపల్ ఏఈలకు సూచించారు. లే అవుట్లు, పార్కులు, వాకింగ్ వేలు సహా టౌన్ లో మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి వేగంగా పూర్తి చేయాలన్నారు. కొత్తకోట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్మాణ చివరి దశలో ఉన్న యూత్ భవనాన్ని పరిశీలించి వారం రోజుల్లో మిగతా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇంజనీరింగ్ సిబ్బంది, కలెక్టర్ వెంట ఉన్నారు.







# ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, బామిని రఘుపతి (స్టేట్ కోఆర్డినేటర్)-జూన్26 :

సదాశివపేట పట్టణంలో ప్రపంచ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలో తెలంగాణ ప్రభుత్వ మరియు సంగారెడ్డి ఎస్పీ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో సదాశివపేట పట్టణ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుండి తిలక్ రోడ్డు గాంధీ చౌక్ శాస్త్రి రోడ్ బస్టాండ్ ద్వారా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సీఐ మహేష్ గౌడ్ మాట్లాడుతూ 200 మంది విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి వీరి ద్వారా సదాశివపేట పట్టణంలోని ప్రజలకు యువతకు మాదకద్రవ్యాలు హానికరమని విద్యార్థుల చే ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వడం జరిగింది అన్నారు ప్రస్తుతం సమాజంలో డ్రగ్స్ సరఫరా ఏ స్థాయికి వెళ్లిందో మరియు గ్రామంలోని పట్టణంలోని యువత మాదకద్రవ్యాలకు బానిసలు అయ్యి వారు ఆ మత్తులో ఏం చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితిలో ఉండటం జరుగుతుందన్నారు రేపటి యువత కూడా మత్తుకు బానిసలై అనారోగ్యాలకు గురై సమాజానికి నష్టం జరుగుతుందన్నారు సమాజంలో ఎక్కడైనా కూడా డ్రగ్స్ ఎవరైనా సరఫరా చేసిన వారు తెలిసినట్లయితే మాకు తెలియజేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు తెలంగాణ ప్రభుత్వ ఉద్దేశం డ్రగ్స్ మాదకద్రవ్యాలు తెలంగాణ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు కాబట్టి నేటి యువతే రేపటి పౌరులని ఉద్దేశంతో వారి ద్వారా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# మిర్యాలగూడలో నాలుగు ఫ్లైఓవర్స్ నిర్మాణం

## – ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 26:**

మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గత కొన్ని నెలలుగా ఎంతో కృషి చేస్తూ అధికారులకు సూచనలు చేస్తూ ఉన్నారు. ఈ విషయమై రోడ్లు, భవనాల మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి తెలియజేయడంతో వారు సానుకూలంగా స్పందించి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రమాదాలు జరుగు నాలుగు ప్రమాదకరమైన ప్రదేశాలను గుర్తించి ఈ రోజు రోడ్లు, భవనాల మరియు ఈ.యన్.సి భారత జాతీయ రహదారుల అధికార సంస్థ అధికారులు ఆర్డిఓ, డి.ఎస్.పి, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర ఉన్నత ఆధికారులతో కలిసి ఫ్లై ఓవర్ నిర్మాణం చేసే ప్రదేశాలు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ వేములపల్లి క్యాంప్ నందు ప్రజలు రోడ్డు దాటేందుకు విషయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున అక్కడ అండర్ గ్రౌండ్ పాసింగ్ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. అలాగే మిర్యాలగూడ పట్టణంలోనికి ప్రవేశించే ప్రధాన రహదారి అయిన వై జంక్షన్ వద్ద మరియు నదిపాడు బైపాస్, చింతపల్లి బైపాస్, మరియు ఈదులగూడ బైపాస్ ల వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం చేయాలని నిర్ణయించడం జరిగింది. మేము కోరిన వెంటనే స్పందించిన రోడ్లు, భవనాల మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే అతి త్వరలోనే ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను కోరారు. అదేవిధంగా హైవే పరిధిలో ఉన్న ప్రతీ చోట సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలు కూడా చేస్తున్నట్టుగా తెలియజేశారు.



# విఘ్నాలను తొలగించే అధినాయకుడు విఘ్నేశ్వరుడు

- **ప్రతి నెల సంకట హార చతుర్థి రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన అభినందనీయం**
- **బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 26:**

సంకట హార చతుర్థి రోజున విఘ్నేశ్వరుడిని భక్తి శ్రద్ధలతో పూజిస్తే విఘ్నలను తొలగిస్తాడని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. న్యూ బోయినపల్లి ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలో ఉన్న విద్యాగణపతి ఆలయంలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో సంకట హార చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాలును నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జంపన ప్రతాప్ హాజరై ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి నెల సంకట హార చతుర్థి రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాము గౌడ్, దయానంద్ యాదవ్, గోవెర్దన్ రెడ్డి, వరప్రసాద్, రవీందర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయుల పదోన్నతులపై శ్రద్ధ చూపించిన

# మంత్రి సీతక్కకు ధన్యవాదాలు

### – తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయుల సంఘం నాయకులు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్:**

గెజిటెడ్ హెడ్మాస్టర్ ల అపాయింట్మెంట్ అథారిటీని మారుస్తూ జీవో నెంబర్ 16 విడుదల చేయించినందుకు గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం తరపున మంత్రి దానసరి అనసూయ ( సీతక్క) ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా జనరల్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి పదోన్నతుల విధంగానే గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిత్ మరియు పిఇటిల అప్ గ్రేడ్ ఫైళ్లను త్వరగా ముందుకు తీసుకెళ్లినందుకు మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖలో డిఓ,డిప్టీడీఓ, ఇఓ, పోస్టులను అదేవిధంగా బీఈడీ కాలేజీలలో పిఇటీసిలు,డిఇ హెచ్ కాలేజ్, జూనియర్ కాలేజీ పోస్టులు మంజూరు చేయడానికి కూడా ముందు ఉంటారని. ఆశ్రమ పాఠశాలల్లో 1191 పోస్టులను డైరెక్టర్ రిక్రూట్మెంట్ ద్వారా 601 పోస్టులు, 339 పోస్టులను మైదాన అంత ఆశ్రమ పాఠశాలలో మంజూరు చేయడానికి మంత్రివర్యులు గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ కు ఫైల్ రాసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం నుంచి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డివి రావు, ప్రధాన కార్యదర్శి జి రాములు నాయక్, అసోసిస్టెంట్ అధ్యక్షులు బయన్న, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, డి తిరుపతయ్య, ఇస్లావత్ రామ్ లాల్, వీరన్న, గజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చందన్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా

# కొప్పెరి వెంకట హరి కిషన్

**నేటి ఫోకస్ న్యూస్ భామిని రఘుపతి (స్టేట్ కోఆర్డినేటర్)-జూన్ 26:**

సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కొప్పరి వెంకట హరి హరికిషన్ బుధవారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమార్త మురళిని, ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు ని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగిందని పద్మశాలి సంఘం నాయకులు తెలిపారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు నూతనంగా ఎన్నికైన జిల్లా సంఘం అధ్యక్షులు వెంకట హరికిషన్ను రాష్ట్ర పద్మశాలి సంఘం వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమ రమేష్, కొడపాక యాదగిరి, సంఘపురం రాజేందర్ మరియు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి

- **పుట్టగొడుగుల్లా పెరుగుతున్న అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలు**
- **ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పుల్లయ్య**

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,జూన్ 26:**



కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్‌లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి అని ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యా శాఖ అధికారుల అలసత్వం వల్ల యాజమాన్యాలు ఇష్టమొచ్చినట్లు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు. పెరిగే ఫీజులతో పేద విద్యార్థు లకు చదువులు అందని ద్రాక్షలా మారింది. సౌకర్యాలు అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తున్నారు.ఫీజుల నియంత్రణపై పాలకులకు, అధికారులకు చిత్తశుద్ధి లేకపోవడంతో యాజమాన్యాలు ఫీజులు తమ ఇష్టారాజ్యాంగ పెంచుతున్నాయి.ఆరు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కు చట్టం తెస్తామని చెప్పినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు.రకరకాల పేర్లతో పుట్టుకొస్తున్న పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి.అడ్మిషన్ మొదలు టై, బెల్టుల వరకు యాజమాన్యాలు నిర్ణయించిన ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిందే వస్తుంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి వారి ఆమోదంతోనే ఫీజులను పెంచాలి.కానీ రాష్ట్రంలో ఎక్కడా కూడా పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసిన దాతలు లేవు.ప్రతి పాఠశాలలో విశాలమైన ఆట స్థలం ఉండాలి. కానీ ఎక్కడా నిబంధనలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు.విద్యార్థులకు చదు వులు తప్ప ఆటలు ఆడించిన దాఖలాలు లేవు అని అన్నారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా విచ్చలవిడిగా కార్పొరేట్ పాఠశాలలు నెలకొల్పుతున్నారని, దీనిపట్ల ఖమ్మం జిల్లా కు చెందిన మంత్రులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని వారు కోరారు.

## తూము ప్రకాష్‌రావు 42వ వర్ధంతి

# విజయవంతం చేయండి

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 26:**

బోనకల్ పీడిత ప్రజల ఆశాజ్యోతి, అమరజీవి,సిపిఐ నాయకులు తూము ప్రకాష్ రావు 42వ వర్ధంతి సభను కలకోటలో ఉదయం 10 గంటలకు,రాయన్నపేటలో ఉదయం 11 గంటలకు నిర్వహించినట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తోము రోషన్ కుమార్,బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ,నారాయణపురం పిఎసిఎస్ చైర్మన్ బత్తినేని నాగ ప్రసాదరావు తదితరులు పాల్గొన్ననునట్లు తెలిపారు. ఈ వర్ధంతి సభకు సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

